నవభూమి
హైదరాబాద్
15 జూన్ ,2025 ఆదివారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

# టాలీవుడ్ అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పాటు





- ప్రభుత్వపరంగా కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు
- 'తెలంగాణ రైజింగ్-2047' డాక్యుమెంట్‌లో..
- ఒక చాప్టర్ సినీ పరిశ్రమకు కేటాయిస్తాం
- దానికి తగ్గట్లుగా ప్రణాళికను రచించండి
- హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్‌కు రావాల్సిందే..
- రాష్ట్ర అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలి
- గద్దరన్న అంటే ఒక చైతన్యం.. ఒక విప్లవం
- గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** "రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది. ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటుంది. మీ అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పాటునందిస్తుంది. మిమ్మల్ని ప్రోత్సహించడానికి, అభినందించడానికి, మీకు సముచిత స్థానం కల్పించడానికి ప్రయత్నం చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినీ ప్రముఖులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలన్న లక్ష్యంతో రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్‌ను సినీ పరిశ్రమకు కేటాయిస్తున్నామని తెలిపారు. దానికి తగినట్లుగా చాప్టర్‌ను రచించాలని సినీ ప్రముఖులకు సూచించారు. శనివారం రాత్రి హైటెక్స్‌లో జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. "సుమారు 14 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనిని నిర్వహించాలని సినీ ప్రముఖులు, దిల్‌రాజు వంటివారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, సినీ ప్రముఖులకు నా అభినందనలు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి, మీకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా, మిమ్మల్ని అభినందించాలన్న ఆలోచనతో ఈ అవార్డులను మళ్లీ పునఃప్రారంభించింది" అని రేవంత్ వివరించారు.

తెలుగు సినీ పరిశ్రమను గుర్తించడానికి, డైరెక్టర్లను, నటులను, ఇతర కళాకారులను గుర్తించి అవార్డులు ఇవ్వాలని, ఆ అవార్డులకు నంది పేరు పెట్టాలని 60 ఏళ్ల క్రితం 1964లో ఆనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఆ సంప్రదాయాన్ని 14 ఏళ్ల క్రితం వరకు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రులు కొనసాగిస్తూ వచ్చారని తెలిపారు. మొట్టమొదటి నంది ఉత్తమ నటుడి అవార్డును అక్కినేని నాగేశ్వరరావు తీసుకున్నారని, అలాంటి గొప్ప కళాకారుడికి ఆనాటి ప్రభుత్వం సముచిత గౌరవాన్ని ఇవ్వడాన్ని అందరం గుర్తు చేసుకోవాలని అన్నారు. వివిధ కారణాల వల్ల 14 ఏళ్ల క్రితం ఆగిపోయిన ఈ కార్యక్రమాన్ని మళ్లీ కొనసాగించాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నంది అవార్డులను 'తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులు'గా ఇస్తోందని పేర్కొన్నారు.. ప్రముఖులంతా ఇక్కడ ఉండి, పరిశ్రమంతా ఒక్కటేనని, పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఆహ్వానిస్తున్నామంటూ సమయాన్ని కేటాయించడాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. గతంలో భారతీయ సినీ పరిశ్రమ అంటే బాలీవుడ్ అని చర్చించుకునేవారని, తెలుగు సినీ పరిశ్రమ అంటే చెన్నైలో ఉందని మాట్లాడుకునేవారనిఅన్నారు. కానీ, ఈనాడు భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ అంటున్నారని తెలిపారు. "తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదిక అని మీరు నిరూపించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మిమ్మల్ని అభినందిస్తున్నా. సినీ పరిశ్రమకు సంబంధించి మొదటి తరమంటే అన్న నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు. రెండో తరమంటే కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు. మూడో తరమంటే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగ్జున. ఈ రోజు నాలుగో తరం సినీ పరిశ్రమ ఇక్కడ ఉంది. నాలుగో తరంలో పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, అల్లు అర్జున్.. ఇలా వీరి తరం ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తోంది. విద్యార్థి దశలో నాకు పరిచయం ఉన్నవారు సినీ పరిశ్రమలో రాణిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. బన్నీ, వెంకట్, అశ్వనీదత్ అమ్మాయిలు, అల్లుడు నాగ్ అశ్విన్.. వీళ్లందరూ కాలేజ్ డేస్‌లో నాకు తెలుసు. వారందరూ రాణిస్తుండడం పట్ల అభినందిస్తున్నాను" అని రేవంత్ అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంలో ఇతర రంగాల్లాగే సినీ ఇండస్ట్రీ కూడా గొప్ప పరిశ్రమగా రాణించాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అన్నారు. ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో.. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి చెందేలా నడిపిస్తానని ప్రధానమంత్రి మోదీకి చెప్పానన్నారు. అది జరగాలంటే సినీ పరిశ్రమ కూడా గొప్పగా అభివృద్ధి చెందాలన్నారు. "హాలీవుడ్ అంటే అమెరికాకు, బాలీవుడ్ అంటే ముంబైకి వెళుతున్నాం. నేను దర్శకుడు రాజమౌళిని అడుగుతున్నా. ప్రపంచమే గుర్తించేలా అద్భుతమైన సినిమాలు తీయగలిగిన మీరు.. ఆ పరిశ్రమను ఈ గడ్డ మీదకు ఎందుకు తీసుకురావడం లేదు? హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ గడ్డ మీద ఉండాలి. మీకు ఏం కావాలో నాకు చెప్పండి. రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుంది. ఐటీ, ఫార్మా, డిఫెన్స్ పరిశ్రమలను ప్రోత్సహించినట్లే సినీ పరిశ్రమను కూడా ప్రోత్సహిస్తాం. ప్రణాళికను మీరు రచించండి. మా 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమకు ఒక చాప్టర్ ఇస్తాం. ఆ చాప్టర్‌ను రాయాల్సిన బాధ్యత ఇక్కడున్న సినీ పెద్దలందరిపై ఉంటుంది. మీకు ఏం కావాలో నాకు చెప్పండి. ఇక్కడి నుంచి 22 ఏళ్ల సమయం ఉంది. ఈ 22 ఏళ్లు క్రియాశీల రాజకీయాల్లో నేనుంటా. ఏహోదాలో ఉన్నా... మీకు అండగా నిలబడతా" అని సీఎం హామీ ఇచ్చారు.

తెలంగాణకు ఎవరైనా రావొచ్చునని, వ్యాపారం చేసుకోవచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 85 కంపెనీల ఫుట్‌ఫాల్స్ తెలంగాణలో ఉన్నాయని చెప్పారు. దేశంలోని ఏ నగరంలోనూ ఈ స్థాయిలో లేవన్నారు." బెంగళూరు, అమరావతి, ముంబై, చెన్నై, ఢిల్లీ మెట్రోపాలిటన్ సిటీలంటూ మాట్లాడుతుంటారు.

## గోదావరి-బనకచర్లను

# అడ్డుకోండి



- ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదికను తిరస్కరించండి
- డీపీఆర్ సమర్పించకుండా, టెండర్లు పిలవకుండా అడ్డుకోండి
- నికర జలాల్లేని ప్రాజెక్టుకు డీపీఆర్ ఇవ్వాలని ఎలా కోరతారు
- ఏపీ విషయంలో కేంద్రం తీరుపై అభ్యంతరం
- కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తమ్ ఘాటు లేఖ
- హరీశ్ ఆరోపణలు నిరాధారమన్న మంత్రి

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** నికర జలాలు లేని ప్రాజెక్టుకు డీపీఆర్ దాఖలు చేయాలని ఎలా కోరతారని కేంద్ర జలశక్తి శాఖను తెలంగాణ ప్రభుత్వం నిలదీసింది. గోదావరి-బనకచర్ల అనుసంధానంపై కేంద్ర వైఖరిని తప్పుబడుతూ ఈనెల 13న జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లేఖ రాశారు. "గత నెల మే 28న నేను రాసిన లేఖకు మీరు స్పందిస్తూ.. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014, బచావత్ ట్రైబ్యునల్ ప్రకారమేగోదావరి-బనకచర్ల అనుసంధానం విషయంలో వ్యవహరిస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు. అయితే ఈ పథకానికి సంబంధించిన ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక(పీఎఫ్ఆర్)ను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం కేంద్ర జలవనరుల సంఘాని(సీడబ్ల్యూసీ)కి దాఖలు చేసింది, ఈ నెల 2న కేంద్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి సజ్జన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కేంద్ర జలశక్తి శాఖ సీనియర్ సంయుక్త కమిషనర్ అమిత్ కుమార్ ఝా కూడా హాజరయ్యారు. గోదావరి-బనకచర్ల పీఎఫ్ఆర్‌ను సునిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ నెలాఖరు నాటికి డీపీఆర్‌ను సమర్పించాలని ఏపీని కేంద్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కోరడం తీవ్ర అభ్యంతరకరం. ఒక పథకం డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ)లో దాఖలు చేయాలంటే తొలుత ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక(పీఎఫ్ఆర్)కు ఆ విభాగం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. అలాకాకుండా గోదావరి-బనకచర్ల అనుసంధానం డీపీఆర్ దాఖలు చేయాలని ఏపీని ఏ విధంగా కోరతారు..? పీఎఫ్ఆర్‌ను సీడబ్ల్యూసీ ఆమోదించిందా..? తెలంగాణ తరఫున గోదావరి-బనకచర్ల అనుసం? ధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం ఏ ప్రాజెక్టును చేపట్టాలన్నా డీపీఆర్‌కు కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. పైగా, 1980 నాటి బచావత్ ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎటువంటి నీటి కేటాయింపులు లేవు. నికర జలాల కేటాయింపుల్లేకుండా దాఖలు చేసే పీఎఫ్ఆర్‌ను సీడబ్ల్యూసీ తిరస్కరిస్తుంది తప్ప డీపీఆర్ దాఖలు చేయాలని ఎప్పుడూ కోరదు. కేంద్ర జలశక్తి శాఖ సీనియర్ సంయుక్త కమిషనర్ సమక్షంలో గోదావరి-బనకచర్ల డీపీఆర్‌ను దాఖలు చేయాలని ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కోరడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.






లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్స్‌లో ఘనంగా ఫాదర్స్ డే

# రోడ్డెక్కిన సాకేత్ నివాసితులు

◆ హెచ్ఎండిఏ లే అవుట్‌ను నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని ఆందోళన

◆ సాకేత్ బిల్డర్ అక్రమాలకు వ్యతిరేకంగా ధర్నా




**మేడ్చల్ - జూన్ 14:(నవభూమి ప్రతినిధి)**సాకేత్ బిల్డర్స్ అక్రమాలను నిరసిస్తూ సాకేత్ భూసత్వ వెల్లాలా యజమానులు సాకేత్ ప్రణామం వయోవృద్ధులు సంయుక్తంగా ధర్నాకు ది . సాకేత్ లో భారీ ర్యాలీ నిర్వహించి సాకేత్ కార్యాలయం ముందు ప్ల కార్డులు పట్టుకొని సాకేత్ బిల్డర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా సాకేత్ నివాసితులు మాట్లాడుతూ సాకేత్ బిల్డర్ చెప్పినమాయమాటలకు విల్లాలుకొని మోసపోయామని, ప్రాజెక్టు మొదలై 14 ఏళ్లు గడిచిన సాకేత్ లో ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. హెచ్ఎండిఏ లేఔట్ నిబంధనలను ఉల్లంఘించారని, ఈ విషయంపై సాకేత్ బిల్డర్ ను ప్రశ్నిస్తే విల్లాల యజమానులపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు. సాకేత్ లో మంచినీటి సౌకర్యం కోసం రూ.75 వేల నుండి లక్ష రూపాయల వరకు ప్రతి విల్ల యజమాని నుండి వసూలు చేసి కలుషిత నీరు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.మెయింటెనెన్స్,చార్జెస్ వివరాలు తెలపమని, నిజమైన బిల్లులు చూపమని, ఎన్నిసార్లు అడిగినా బిల్డర్ స్పందించడం లేదన్నారు. ఓపెన్ ప్లాట్ ప్రాజెక్టును గ్రేట్ కమ్యూనిటీ ప్రాజెక్టులో చట్ట విరుద్ధంగా విలీనం చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ప్రాజెక్టు 14 సంవత్సరాల కింద ప్రారంభం అయినప్పటికీ 2025 ఏప్రిల్ వరకు బిల్డర్ ఎస్టిపి స్థాపనకు అనుమతి తీసుకోలేదని, కానీ ఎస్టిపి నిర్వహణ పేరుతో నిర్వాసితుల నుండి లక్షల రూపాయలు వసూలు చేశాడని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాల నుండి బిల్డర్ ఎస్టిపి నీటిని సమీపంలోని చెరువులోకి కాలీ ప్రదేశాల్లోకి వదులుతున్నారని, దీనివల్ల కమ్యూనిటీ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఆరోపించారు. ఈ విషయంలో పిసిబికి సైతం ఫిర్యాదు చేశామని, హెచ్ఎంటి నిబంధనలకు అనుగుణంగా కాంపౌండ్ వాల్ ను నిర్మించాలని, వాకింగ్ ట్రాక్, మురుగు నీటి ట్యాంక్, నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాంకేతి ప్రణామం ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ రంగారావు, వల్లభేంద్రారెడ్డి, ప్రసాద్ రావు, భూసత్వ ఫేస్ 1 విల్లాల యజమానులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్- జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ లోని బాడ్మింటన్ ఇండోర్ షటిల్ కోర్ట్ నందు ఏస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బాడ్మింటన్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభింపచేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి, భాస్కర్ రెడ్డి, అనిల్, ఎస్.ఆర్. నాయక్ నగర్ , అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్ట్మెంట్ లకు కార్యవర్గ సభ్యులు రమణ, రామకృష్ణ, సత్యనారాయణ, గణేష్, పూర్ణచందర్ గుప్తా, మహేష్, దుర్గా ప్రసాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి : బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్- జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** ఈరోజు 130 - సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ లోని బాడ్మింటన్ ఇండోర్ షటిల్ కోర్ట్ నందు ఏస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బాడ్మింటన్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభింపచేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి, భాస్కర్ రెడ్డి, అనిల్, ఎస్.ఆర్. నాయక్ నగర్ , అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్ట్మెంట్ లకు కార్యవర్గ సభ్యులు రమణ, రామకృష్ణ, సత్యనారాయణ, గణేష్, పూర్ణచందర్ గుప్తా, మహేష్, దుర్గా ప్రసాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# గంజాయి విక్రేతను అరెస్టు చేసిన పోలీసులు

◆ 1100 గ్రాముల డ్రై గంజా, మొబైల్ ఫోన్ స్వాధీనం



**కూకట్‌పల్లి, జూన్ 13 (నవభూమి ప్రతినిధి) :** కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజా విక్రేతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మత్తుపదార్థాల వ్యసనంతో పాటు విక్రయ కార్యకలాపాలలో కూడా పాలుపంచుకుంటూ వచ్చాడని నిందితుడు విచారణలో ఒప్పుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం...శుక్రవారం రాత్రి 10:30 గంటల సమయంలో కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్‌కు ఒక వ్యక్తి హైదర్‌నగర్ రైన్‌బో హాస్పిటల్ సమీపంలో గంజా సేవిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఉన్నతాధికారికి సమాచారం ఇచ్చి, స్టేషన్ సిబ్బంది సహాయంతో సంఘటన స్థలాన్ని ముట్టడి చేశారు. 23:30 ప్రాంతంలో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఒక నలుపు రంగు కాలేజ్ బ్యాగ్‌తో ఉన్న వ్యక్తిని అనుమానస్పదంగా నిలబడినట్టు గుర్తించారు. పోలీసులు ప్రశ్నించగానే అతడు పారిపోవడానికి యత్నించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని బ్యాగ్‌ను తనిఖీ చేయగా, అందులో డ్రై గంజా ఉన్నట్టు గుర్తించారు. పోలీసుల విచారణలో బాచల లోకేష్ ఏ మాస్టర్, వయసు 22 సంవత్సరాలు, కేంద్రింగ్ పని చేస్తున్నానని, సికింద్రాబాద్ బోరబండకు సమీపంలో నివసిస్తున్నానని, నెల్లూరుకు చెందిన వాడినని తెలిపాడు. గత కొన్ని సంవత్సరాలుగా గంజా వ్యసనంలో ఉన్నట్టు, మహారాష్ట్రలోని పూర్బన్ ప్రాంతంలో చౌక ధరలకు గంజా దొరుకుతోందని, అక్కడి నుంచి తీసుకుని హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్టు విచారణలు పేర్కొన్నాడు. జూన్ 11న మహారాష్ట్రకు వెళ్లి 1100 గ్రాముల గంజా కొనుగోలు చేసి, జూన్ 13న హైదరాబాద్‌కి వచ్చి, హైదర్‌నగర్ వద్ద కస్టమర్ల కోసం ఎదురుచూస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఆయన బ్యాగ్‌ను ఈ-వెయింగ్ మెషిన్‌పై తూచగా అది 1100 గ్రాములుగా తేలింది. గంజా, బ్యాగ్, జిప్‌లాక్ కవర్ గా గుర్తించి సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. మొబైల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు లో దర్యాప్తు అధికారి శ్రీ జీ. మన్యం, ఎస్ఐగా వ్యవహరిస్తున్నారు. నిందితుడిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించే ప్రక్రియ కొనసాగుతోంది.

# పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న నాలా క్లియరెన్స్ ఎప్పుడు?

**దిల్‌సుఖ్‌నగర్-నవభూమి:** బడంగ్‌పేట పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న నాలా సమస్య పరిష్కారం ఇప్పట్లో అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని విభాగాల అధికారులు పలుమార్లు పరిశీలించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు హైడ్రా అధికారులు కూడా ఈ సమస్యను పరిశీలించారు. అయినా కూడా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు.వర్షాకాలంలో పై నుంచి వచ్చే వరద ఈ నాలా ద్వారానే వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఎగువ ప్రాంతంలో వెంచర్లు వేసిన సమయంలో చాలామంది ఎక్కడికక్కడ నాలాను కుదించివేశారు. నాలా కింద భూములు ఉన్న యజమానులు తమ భూముల్లో మట్టి పోసుకోవడంతో నాలా నీళ్లు పోవడానికి దారి లేకుండా పోయింది. దీంతో వరదనీరంతా రోడ్లపైకి వచ్చే అవకాశం లేకపోలేదు. ఈ సమస్య కారణంగానే గతంలో భారీ వర్షం కురిసినప్పుడు వాహనాల రాకపోకలు నిలిచిపోయిన సంఘటనలు ఉన్నాయి. గత రెండు మూడేండ్ల నుంచి ఈ సమస్యను అధికారులు దాటవేస్తూ రావడంతో చిన్న వర్షానికే వరద నీరు రోడ్లపైకి వస్తున్నారు. దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు.



## శక్తిస్వరూపిణీ అమ్మవారిని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్– జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ మిథిలా నగర్ లోని శ్రీ విజయదుర్గా దేవాలయ అష్టమ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానంద్ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.శక్తిస్వరూపిణీ అయిన అమ్మవారిని కలవడం ద్వారా విజయప్రాప్తి కలుగుతుందని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు రంగరాయ ప్రసాద్, దేవాలయ కమిటీ సభ్యురాలు రజిని, అమరేశ్వరీ, సీమవో, పద్మా, శివలీల, భవాని, వాణి, మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఠాగూర్, కార్యవర్గ సభ్యులు సురేష్, చెంగల్ రాయుడు, వెలగపూడి శ్రీనివాస్, చంద్రమోహన్, ప్రవీణ్, శివ, రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక కళా జాతర పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 14:-** జూలై 5న మిర్యాలగూడలోని కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్ ని శనివారం స్థానిక మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు స్థానిక నియోజకవర్గం శాసన సభ్యులు బిఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర కళాకారులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకరే కంటి కిరణ్ మాట్లాడుతూ జూలై 5 తేదిన మిర్యాలగూడలోని కళాభారతి లో నిర్వహించే కళా జాతరకు రాష్ట్రవ్యాప్తంగా కవులు కళాకారులు ఏపూరి సోమన్న నల్లగొండ నరసన్న దరువు అంజన్న, అనువోజు వెంకటేశం మొదలగు కళాకారులు పెద్ద మొత్తంలో హాజరవుతారని తెలంగాణ జానపద కళలను రక్షించుకోవడంలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కళా జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారం మల్లేష్ యాదవ్, కందుకూరి సుదర్శన్,ఆదిమల్ల యల్లయ్య, రెమడాలా శ్రీనివాస్,ఎస్. సత్యనారాయణ, నకిరేకంటి వేణు, నల్ల శ్రీనివాస్, కందుల సైదులు, గద్దల నగేష్,యల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## కేంద్రంలో కాంగ్రెస్ 50ఏళ్ల పాలనలో

# అభివృద్ధి శూన్యం: ఎంపి ఈటల రాజేందర్

- కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ఎంతో అభివృద్ధి చేశారు.. బిజెపి చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసికెళ్లాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందో ప్రజలే చెపుతారు
- బిఆర్ఎస్ -కాంగ్రెస్‌కు తేడా లేదు

**కుత్బుల్లాపూర్ - జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తా శ్రీ సాయిబాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వర్క్ షాప్ ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి పాల్గొన్నారు.ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సారథ్యంలో 11 సంవత్సరాల పాలన వికసిత్ భారత్ లో భాగంగా బీజేపీ ప్రభుత్వం చేసిన ఎన్నో గొప్ప విజయాలు గురించి ప్రజలకు కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది నాయకుడు అనేవాడు ప్రజలను తనచుట్టూ తిప్పుకునే వాడు కాదు ప్రజలకు కష్టం వస్తే కాలికి ముళ్ల ఇరిగితే పంటితో తీసేవాడిలాగా ఉండాలి కానీ వారిచ్చిన పదవి అనుభవిస్తూ ప్రజలను మోసం చేయరాదన్నారు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను నాదగ్గరకు వచ్చే వారు బొకేలు శాలువాలు తెవొద్దు మీకు ఉన్న సమస్యలతో నా వద్దకు రండి,నూతన మున్సిపల్ బీజేపీ కమిటీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపి నియామక పత్రాలు అందజేస్తూ ప్రజల్లోకి వెళ్ళండి బస్తీల్లో తిరగండి సమస్యల నా దగ్గరికి తీసుకొని రండి మీకు నేను ఉన్నాను అని భరోసా ఇవ్వడం జరిగింది చేతగాని కాంగ్రెస్ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లండి అని కార్యకర్తలను ఉద్దేశించి చెప్పడం జరిగింది రాజకీయ విలువలు దిగజారుస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డాఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూభారత ప్రధాని నరేంద్ర మోడీ పాలన చేపట్టిన నాటి నుండి దేశం సురక్షితంగా ఉంది అన్నారు నాటి కాంగ్రెస్ పాలన లో ఉగ్రవాధులు భారత దేశానికి అత్తగారింటికి వచ్చి వెళ్లినట్లు వచ్చి వెళ్లేవారు అని మోడీ వచ్చాక ఉగ్రవాధులు భారత దేశమం లో అడుగుపెట్టాలి అంటే నరకం లోకి వెళ్లడంతోసమానంగాబయపడుతున్నారు అని అన్నారు నరేంద్ర మోడీ 11 ఏండ్ల పాలన లో చేసినా అభివృద్ధి లో కనీసం 20వ వంతు కేంద్రం లో 50 యేండ్లు పాలించిన కాంగ్రెస్ ఏమి చెయ్యలేదు అన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలు పట్టిలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని అధికారులను చేతిలో పెట్టుకొని కేవలం అక్రమ కబ్జాలు వసూళ్లు మాత్రమే పనిగా పెట్టుకున్నారు మొన్నటి బీఆర్ఎస్ కు నేటి కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజలు పెంక మీదకేని పొయ్యిలో పడ్డట్టు ఉంది ఏమి తేడాలేదు అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు మద్దతుగా నిలవడంవారిచిత్తశుద్ధినితెలియచేసస్తుంది అన్నారు ఏమర్జెన్సీ కాలం లో కూడా భయపడకుండా పోరాటం చేసి జైలు కు వెళ్లిన పార్టీబీజేపీకివారసులం మేము అనితెలియచేశారు.మున్సిపల్ అధ్యక్షులుపీసరికృష్ణారెడ్డిమాట్లాడుతూ భారతప్రధానమంత్రినరేంద్రమోడీ మన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ని ఎప్పుడు పడుకుంటారో తెల్వదు ఎంపీ రాజేందర్ ఎప్పుడు చూసిని ప్రజలలో ఉంటూ పార్లమెంట్ పరిధిలో ప్రతి అసెంబ్లీ ప్రతి డివిజన్ ప్రజా సమస్యలపై తిరుగుతూనే ఉంటారు అన్నా అంటే నేను ఉన్నా అని ఎంతో మంది నాయకులను కార్యకర్తలను ప్రజలను బస్తీలను ప్రత్యేకంగా గుర్తుంచుకొని సమస్యలపై తిరుగుతూనే ఉంటాడు గతంలో







గెలిచిన కాంగ్రెస్ ఎంపీ ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఐతే గెలిచిన ఐదేళ్లు పాత్తలేడు పైసా పని చేసింది లేదు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్, ఇంచార్జి డి వెంకటేష్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి,మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నూతన కమిటీ సభ్యులు ఎంబరి ఆంజనేయులు, రోజా, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు తురాయి భానుగౌడ్, దమ్మగారి సీతారాంరెడ్డి,కార్యదర్శులు ఎస్ లత, తలారి రాజకుమార్, శివనాయక్, నర్సింహా చారి, సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, ఆకులుమల్లేష్,ఆకుల విజయ్, ఎం అతీష్ బాబు,వెంకటేష్ నాయక్,మాధవరెడ్డి,జీ మోహన్ రెడ్డి యశ్వంత్రెడ్డి,యశ్వంత్పటేల్,తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఉపసర్పంచ్ , కో ఆప్షన్ సభ్యులు సలీమ్‌ను పరామర్శించిన

# బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బాచుపల్లి మాజీ ఉప సర్పంచ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీంను ఈరోజు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బాచుపల్లిలోని వారి నివాసంలో పరామర్శించారు.సలీమ్ ను పరామర్శించిన వారిలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, స్థానిక నాయకులు ఉన్నారు.





# యాదగిరిశ్రీ లక్ష్మీ నరసింహస్వామి, స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న

## కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ - జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట శ్రీ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవస్థానాన్ని కెకెఎం ట్రస్ట్ చైర్మన్,కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు..ఈ కార్యక్రమం లో నేమూరి రాములు గౌడ్, వెంకటేష్ పటేల్, బాలప్ప, శ్రీనివాస్, చిట్టిబాబు, రమేష్ గౌడ్, శ్రీరాములు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయం పాలకమండలి సభ్యులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 14:**జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయం నూతన పాలకమండలి చైర్మన్, సభ్యులు, ఆలయ ఈవో లావణ్య, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆశీర్వచనాలు అందించిన ఆలయ అర్చకులు.

# వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** ఉషోదయ కాలనీ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అభయాంజనేయ సహిత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయములో జరుగుతున్న బ్రహ్మోత్సవములు కార్యక్రమం లో భాగంగా ఈరోజు మొదటి రోజు బ్రహ్మోత్సవములు ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉషోదయ కాలనీ ప్రెసిడెంట్ దేగల సతీష్ బాబు, సెక్రటరీ నర్సింహారెడ్డి, దేవాలయం ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సురేంద్ర నాథ రెడ్డి, సుధాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి , మిగతా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లు 4 రోజులు అంగరంగ వైభవముగా జరుపడానికి దేవాలయం కమిటీ ముమ్మర ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ అఖిలాండా బ్రమండా కోటి నాయకునికి వేల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందన్నారు.



## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

# ఆర్శనపల్లి సూర్యారావు జన్మదిన వేడుకలు

◆ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎంపి ఈటెల



**కూకట్‌పల్లి, జూన్ 14 (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్శనపల్లి సూర్యారావు 67వ జన్మదిన వేడుకలు శనివారం కూకట్ పల్లీ బిజెపి కార్యాలయం నందు నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విచ్చేసి సూర్యారావును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఉదయం కూకట్ పల్లి రామాలయంలో శ్రీ రాముల వారి దర్శనం చేసుకుని ఆశీస్సులు తీసుకున్నానంతరం బిజెపి ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో పాల్గొని కూకట్ పల్లి డివిజన్ పోలింగ్ బూత్ నంబర్ 1 అధ్యక్షురాలు వీరవేణి తన మిత్రులతో కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళా మోర్చా నాయకులు, పత్రిక విలేకరులు సూర్యారావు నీ కలిసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యారావు జన్మదినాన్ని పురస్కరించుకొని వారి తోటలో పండినటువంటి సహజ సిద్ధమైన స్వచ్ఛమైన రెండు టన్నుల మామిడి పండ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ సూర్యారావు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, జిల్లా కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, రాష్ట్ర బీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, కూకట్ పల్లీ అసెంబ్లీ బిజెపి నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు, పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



## పదవుల కోసం కాదు, పార్టీ అభివృద్ధి కోసమే

# సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నాం

◆ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి





**కూకట్‌పల్లి, జూన్ 14 (నవభూమి ప్రతినిధి) :** పదవుల కోసం పాకులాడే రాజకీయాలు చేయలేదని, పార్టీ అభివృద్ధి కోసమే సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నామని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని అన్నారు. శనివారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్‌లో పార్టీ కార్యాలయంలో బ్లాక్, డివిజన్ అధ్యక్షుల నియామకాల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దుర్గం భాస్కరరావు, నియోజకవర్గ పరిశీలకురాలు పారిజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ...పార్టీ నాయకులు ప్రజల మధ్య ఉండాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడాలని సూచించారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున నేతలు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అధిష్టానం దరఖాస్తులను పరిశీలించిన అనంతరం బ్లాక్, డివిజన్ అధ్యక్షుల నియామకం అధికారికంగా ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కవాడిగూడ-నవభూమి:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్(ఎస్ఆర్‌డీ), జనహిత ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం భోలక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ముఠా గోపాల్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే వాతావరణ మార్పుల కారణంగా వచ్చే వ్యాధులతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని అన్నారు. అనారోగ్య సమస్యలు ఎదురైన వెంటనే డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ వైద్య సంస్థలు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు అందించే వైద్య సేవలను మురికివాడల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి బీపీ, షుగర్, గైనిక్, ఆర్థోపెడిక్, కంటిపరీక్షలు, న్యూరో తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



# పార్టీ కొరకు కష్ట పడేవారికే అవకాశం- ముఖ్య కార్యకర్తల సమావేశంలో దానం,రోహిన్ రెడ్డి స్పష్టం




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 14:** కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కొరకు నిరంతరం శ్రమించే వారికే రానున్న ఎన్నికలలో పార్టీ అవకాశం కల్పిస్తుందని ఖైరతాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రోహిన్ రెడ్డి, శాసనసభ్యులు దానం నాగేందర్ స్పష్టం చేశారు. బంజారా లేక్ వ్యూ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.రానున్న స్థానిక ఎన్నికలలో ఖైరతాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 6 డివిజన్లో పూర్తిస్థాయిలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశానికి ఆలస్యంగా హాజరైన ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి వర్గీయులు, దానం వర్గీయుల మధ్య కొంతసేపు రసాభాస చోటుచేసుకుంది. దీంతో కల్పించుకున్న రోహిన్ రెడ్డి గొడవను సర్దుమనిగేలా చేశారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ సంగీత,కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# విద్యుత్ షాక్‌తో టిప్పర్ దగ్ధం...ఒకరు మృతి



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో తెల్లవారుజామున విద్యుత్ షాక్‌తో టిప్పర్ దగ్ధమై ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కంకరను అన్‌లోడ్ చేస్తుండగా ఓ హైడ్రాలిక్ టిప్పర్‌కు విద్యుత్ షాక్ తగిలి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్, మధ్యప్రదేశ్‌కు చెందిన రామ్ సుజన్ అక్కడికక్కడే మృతి చెందగా, వాహనం పూర్తిగా దగ్ధమైంది.బిల్వాని స్టోన్ క్రషర్‌కు చెందిన ఈ వాహనం, కంకరను అన్‌లోడ్ చేసే సమయంలో పైన ఉన్న విద్యుత్ తీగలను గమనించకుండా హైడ్రాలిక్‌ను పైకి లేపడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. విద్యుత్ షాక్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగి టిప్పర్‌ను చుట్టుముట్టాయి.సమాచారం అందుకున్న వెంటనే ఐడీఏ బొల్లారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రవీందర్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నరసయ్య జన్మదిన వేడుకలు

## పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కో దండరాం

**ఉప్పల్ - నవభూమి** తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య జన్మదిన వేడుకలు నాంపల్లి టీజేఎస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై నరసయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నరసయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్. జస్వంత్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, కార్యాలయ ఇన్చార్జ్ హనుమంత రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆసప్ప, నాయకులు సర్దార్ వినోద్ కుమార్,పు నీ రెడ్డి జైపాల్ రెడ్డి, లక్ష్మణ్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, కాకునూరి సుధాకర్, సురేష్ కుమార్, గోవింద్, వెంకటయ్య, అజయ్ గౌడ్ ,హనుమంతు గౌడ్ ,మాణిక్యం, భాస్కర్ ,రాజు ,పటేల్, నరసింహ, సందేశ్, కోటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులున్నారు.




# మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద నూతనంగా పిస్తా హౌస్ ప్రారంభం



**మేడ్చల్, జూన్ 14(నవభూమి న్యూస్):**మేడ్చల్ మున్సిపాలిటీ చెక్ పోస్ట్ వద్ద నూతనంగా పిస్తా హౌస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ లు విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిస్తా హౌస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం అందిచడం, పరిశుభ్రమైన పదార్థాలను సరసమైన ధరలకు ప్రజలకు అందిస్తూ మన్ననలు పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ గొన్న మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల్ అధ్యక్షులు రమణ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు పొందిన బొంతు రామ్మోహన్



**కాప్రా, జూన్ 14,(నవభూమి న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ(టిపిసిసి) రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించిన సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆశీస్సులు పొందిన పిసిసి ఉప అధ్యక్షులు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అనంతరం ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

అనాధ పిల్లల సమక్షంలో

# ఘనంగా చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**నాగారం, జూన్14,(నవభూమి న్యూస్):** పేద,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం ప్రజల కోసం ప్రగతి కోసం పాటుపడే ప్రజా నాయకులు నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి శనివారం తన పుట్టినరోజు సందర్భంగా శ్రీశైలం మహా క్షేత్రంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం అనాథ పిల్లల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ నా జీవితం ఉన్నంతవరకు ప్రజాసేవకే నా జీవితం అంకితం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, వీరేష్, కుమార్ చారి, కృష్ణమాచారి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని బిజెపి కౌన్సిలర్స్



**కుత్బుల్లాపూర్ - జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ లోని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారితో జిహెచ్ఎంసి భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్స్ . భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశం , రావుల శేషగిరీ తదితరులు కలిశారు

# ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసిన కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గ సభ్యులు



**కుత్బుల్లాపూర్ - జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ కుత్బుల్లాపూర్ 131 డివిజన్ కట్టా కుమార్ అధ్యక్షతన నూతనంగా నియమించిన కార్యవర్గ సభ్యులను ఈరోజు మల్కాజ్గిరి ఎం పిఈటెల రాజేందర్ ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి కార్యవర్గ సభ్యులను పరిచయం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ గిరివర్ధన్ రెడ్డి శ్రీధర్ వర్మ డివిజన్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలిక అదృశ్యం

## బాలానగర్ పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు



**కూకట్‌పల్లి, జూన్ 14 (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలిక అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. ఈ మేరకు ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఐడీపీఎల్ హట్స్‌లో నివాసమున్న చిలుక పల్లవి (16) గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. అప్పటి నుంచి తిరిగి రాలేదని ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదులో తెలిపారు. పల్లవి ప్రస్తుతం బండ్లగూడ వద్ద ఉన్న చాంద్రాయణగుట్ట మైనారిటీ హాస్టల్‌లో 9వ తరగతి చదువుతోంది. పల్లవి బయటకెళ్ళిన సమయంలో ఆమె తల్లిదండ్రులు పనుల కోసం ఇంటి నుంచి వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న పల్లవి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందని తెలిసింది. అదృశ్యమైన బాలిక పొడవు సుమారు 5.5 అడుగులు, రంగు చామనఛాయ, తెలుగు, హిందీ భాషలు మాట్లాడగ లదు. బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

# ఘనంగా బిజెపి కార్యవర్గ సభ్యులు అర్షణపల్లి సూర్యారావు జన్మదిన వేడుకలు

**కూకట్‌పల్లి, జూన్ 14 (నవభూమి ప్రతినిధి) :** బిజెపి కార్యవర్గ సభ్యులు అర్షణపల్లి సూర్యారావు జన్మదిన వేడుకలు శనివారం కూకట్ పల్లి లోని బిజెపి కార్యాలయం లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, వారితోపాటు ఆకుల వెంకటస్వామి, యంజాల పద్మయ్య, నాగరాజు, కృష్ణప్రియ, శంకర్ రెడ్డి, సంతోష్, రమణా రెడ్డి, మంజు, ఇమ్రాన్, మంజునాథ, సాయన్న తదితరులు హర్షణపల్లి సూర్యారావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, కార్యకర్తలకు, మీడియా మిత్రులకు, అభిమానులకు మామిడి పండ్లను పంచారు.



# గద్దర్ సినీ అవార్డులు ప్రారంభం









**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 14** :తెలంగాణ గద్దర్ సినీ అవార్డుల ఉత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సిమ్మాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు, ఎండీ హరీష్.

# సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ఎఫ్సి సంయుక్తంగా రక్తదాన శిబిరం

**కాప్రా,జూన్ 14, (నవభూమి న్యూస్):** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఎన్ ఎఫ్ సి,తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ (టిఎస్ సిఎస్), హైదరాబాద్ సహకారంతో శనివారం సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ఎఫ్ సి హైదరాబాద్‌లో రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరాన్ని డిఐజి డిఏఈ– ప్రణీత్ చంద్ర, ఎన్ ఎఫ్ సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్ ప్రారంభించారు. వారు ఈ చొరవను అభినందించారు. ఈ మానవతావాద కార్యక్రమానికి సహకరించడానికి ప్రతి సిబ్బందిని ప్రేరేపించారు. కమాండెంట్ రాహుల్ సింగ్ గౌతమ్, సి ఐ ఎస్ ఎఫ్ యూనిట్ ఎన్ ఎఫ్ సి నుండి ఇతర అధికారులు హాజరై ఈ సందర్భంగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 80 మందికి పైగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సామాజిక బాధ్యతగా ప్రజా సంక్షేమంపట్ల తమ అంకితభావాన్ని ప్రదర్శిస్తూ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య పర్యవేక్షణలో సజావుగా జరిగింది. సిఐఎస్ఎఫ్ వైద్య బృందం అన్ని భద్రతా ప్రోటోకాల్‌లను సక్రమంగా పాటించి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారని తెలిపారు.





# నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవం



**మేడ్చల్- జూన్ 14:(నవభూమి ప్రతినిధి)** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నాడు స్నాతకోత్సవంఘనంగానిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రయాణం ఇక్కడితోటే ఆగకూడదని పై చదువులు చదవాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థుల భవిష్యత్తు మారాలని కోరారు. కళాశాల డైరెక్టర్ డా. ఏ మోహన్ మాట్లాడుతూ ఇంజినీర్లు అయిన వాళ్లు ఏదైనా సాధించగలరని, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా నిలబడాలని, సమాజానికి ఎల్లపుడు మేలు చేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం మాట్లాడుతూ, తమ నైపుణ్యానికి సృజనాత్మకతను జోడించాలని, విద్యార్థులు ఉద్యోగాల్లోనే కాకుండా వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చి సమాజానికి ఉపయోగపడే సంస్థలు స్థాపించి పారిశ్రామిక వేత్తలయ్యే దిశ గా ప్రయత్నం చేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి శ్రీ జె త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె త్రిలోక్ రెడ్డి , డైరెక్టర్ డా.ఎ మోహన్, ప్రిన్సిపాల్ డా ఆర్ లోకనాథం విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్స్‌లో ఘనంగా ఫాదర్స్ డే



**దిల్‌సుఖ్‌నగర్–నవభూమి:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ లో ఫాదర్స్ డేని ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది తండ్రులు, తాతల భాగస్వామ్యం మెరుగైన మధుర జ్ఞాపకాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు అందించింది.ఈ కార్యక్రమానికి అతిథులుగా పర్యావరణ పరిరక్షణ శాఖ చైర్మన్ శ్రీ రంగయ్య , లోటస్ ల్యాప్ డైరెక్టర్ శ్రీమతి కోమట్ రెడ్డి మంజుల రాణి , శ్రీ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ మాధవి సంగీ మేడం, ఇన్‌చార్జ్ జ్యోతి బజాజ్ మేడం, నందిని మేడం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ స్వాతి రెడ్డి మేడం, ఉపాధ్యాయ వర్గం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ రోజు ముఖ్య అతిథిగా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ జాతీయ సలహాదారు, ప్రఖ్యాత విద్యావేత్త పర్యావరణవేత్త డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి హాజరై, స్ఫూర్తిదాయకమైన సందేశం అందించారు:"ఒక తండ్రి పాత్ర కుటుంబ అభివృద్ధిలో అపారమైనది. కుటుంబ భవిష్యత్తు కోసం తన సౌకర్యాలను త్యాగం చేస్తాడు. పిల్లలు తమ తండ్రికి గౌరవం, కృతజ్ఞతతో చూసుకోవాలి. తండ్రులు తమ పిల్లలకు మంచి విద్యను అందించి వారికి ఉత్తమ భవిష్యత్తు కోసం ప్రోత్సాహమివ్వాలి. అదే నిజమైన ప్రేమ యొక్క వారసత్వం."ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తండ్రుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఆటలు, పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరు, ప్రత్యేకంగా లోటస్ ల్యాప్ చైర్మన్ డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. కుటుంబ విలువలు, సాంస్కృతిక సాంప్రదాయాలు, విద్య యొక్క ప్రాధాన్యతను సమాజానికి తెలియజేసే ఈ వేడుక, ప్రతి ఒక్కరి మనసును గెలుచుకుంది.ఈ ఫాదర్స్ డే వేడుక కుటుంబం మరియు పాఠశాల మధ్య బంధాన్ని మరింత బలపరిచింది. ప్రేమ, బాధ్యత కట్టుబాటు అనే సందేశాన్ని సమాజానికి స్పష్టంగా తెలియజేసింది.







# సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యాలకు పదును పెట్టాలి

## భారత ప్రభుత్వ ఐటీ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ ప్రకాష్ సాహ్ని

## సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ఇబ్రహీంపట్నం జూన్ 14 (నవభూమి ప్రతినిధి):** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ వృత్తిపరమైన నైపుణ్యాలకు పదును పెట్టాలని భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ ప్రకాష్ సాహ్ని విద్యార్థులకు సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని ఆదిభట్ల మున్సిపాలిటీ మంగళ్‌పల్లిలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పట్టభద్రుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ రాఘవ వి. చెరబుడ్డి తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం, ఇంజనీరింగ్ టెక్నాలజీ యొక్క అభివృద్ధి చెందుతున్న రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా మెరుగైన భవిష్యత్తును పొందగలరని అన్నారు. ఉద్యోగులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా అభివృద్ధి చెందాలని విద్యార్థులకు సూచించారు. మంచి విద్య క్రమశిక్షణ, అంకితభావంతో మాత్రమే వస్తుందని, విద్యార్థులు తదనుగుణంగా కష్టపడి విద్యాభ్యాసం చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు సామాజిక స్పృహతో దేశానికి సేవ చేయాలని, ఉత్తమ స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ రాఘవ వి. చెరబుడ్డి, డైరెక్టర్ డాక్టర్ కె. రామశాస్త్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామమోహన్ రెడ్డి, అకడమిక్ డీన్స్ డాక్టర్ కె.ఎస్. నయనతార, డాక్టర్ లాల్ కిషోర్, డాక్టర్ శేషగిరిరావు, వివిధ విభాగాల అధిపతులు, అసోసియేట్ డీన్లు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.సీవీఆర్ విద్యార్థికి రూ. 72.45 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఐటీ విభాగం విద్యార్థి ఎలగందుల వికాస్ రుషి రూ. 72.45 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం పొందారు. సింగపూర్ కు చెందిన ప్రముఖ సంస్థ ఇథేరియం ఫౌండేషన్ రూ.72.45 లక్షల వార్షిక వేతనంతో కూడిన సాఫ్ట్వేర్ ఇంజినీర్ ఉద్యోగానికి అతడిని ఎంపిక చేసింది. శనివారం ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ రాఘవ వి. చెరబుడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామమోహన్ రెడ్డి, ప్లేస్మెంట్ అధికారిణి విజయ మేయర్ లు విద్యార్థిని అభినందించారు.









# రోడ్డు ప్రమాదాలకు పరిష్కారం

## నాగారం జేపీసీ స్పందనతో పరిష్కార మార్గం చూపిన మున్సిపల్ కమిషనర్



నాగారం, జూన్ 14, (నవభూమి న్యూస్): నాగారం మున్సిపాలిటీ మెయిన్ రోడ్ లో సెంట్ మేరీ బెతాని కాన్వెంట్ స్కూల్ దగ్గర (స్కూల్ జోన్ ) రోడ్డు ప్రమాదాలకు నిలయంగా పెద్దగుంత తో ప్రమాదాలకు గురైందని నాగారం జేపీసీ కమిటీ ఆ రోడ్డు గుంతలు పూడ్చాలని గురువారం నాగారం మున్సిపల్ కమిషనర్ ను, డిఈ ని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రమాదంతో పొంచి ఉన్న గుంతల రోడ్డు సమస్యలను వివరించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం నాగారం మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి శనివారం గుంతలతో ఉన్న రోడ్డును ప్రమాదాలు జరగకుండా గుంతలు పూడ్చడం జరిగింది. దీనికి నాగారం మున్సిపల్ జాయింట్ యాక్షన్ కమిటీ గుంతలమయంతో ఏర్పడిన రోడ్డును సవరించినందుకు మున్సిపల్ కమిషనర్ కి, డిఈ కి, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# భారీగా అక్రమ మద్యం పట్టివేత

హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 14:ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మాతృశ్రీ నగర్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానం వచ్చిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా భారీగా డిఫెన్స్ మద్యంతో పాటు విదేశీ మద్యం పట్టుబడింది. ఈ మేరకు శేరిలింగంపల్లి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఏమ్.గాంధీ (65) తండ్రి వీరయ్య స్థానికంగా మాతృశ్రీ నగర్ లో నివాసం ఉంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలని దురాలోచన తో విదేశీ మద్యంతో పాటు డిఫెన్స్ మద్యం స్థానికులకు అమ్ముతుంటాడని ఆయన తెలిపారు. నిందితుని అదుపులోకి తీసుకొని మరింత లోతుగా విచారణ మొదలుపెట్టారు. పలు కోణాలలో ఎక్సైజ్ పోలీసులు నిందితుడిని విచారిస్తున్నారు.

# వర్గంలో సామాజిక న్యాయం పాటించిన సీఎంకి ధన్యవాదాలు



హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 14: తెలంగాణ ప్రభుత్వంలో మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనుయాయులు గౌరవ చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో సామాజిక న్యాయ దిశగా ఎస్సీలలో డాక్టర్ వివేక్ వెంకట స్వామికి అడ్లూరి లక్ష్మణ్ కి బీసీలలో వాకిటి శ్రీహరి కి మంత్రి పదవులు ఇవ్వడం ఎస్టీలలో అసెంబ్లీ ఉపసభాపతిగా డాక్టర్ రామచంద్రనాయక్ ను నియమించటం హర్షనీయం అభినందనీయమని సామాజిక న్యాయం పాటించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అఖిలభారిత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి రాహుల్ గాంధీ సోనియా గాంధీ కి దళితుల పక్షాన మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హస్సేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిద్ద పరంజ్యోతి రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతోటి కాంతయ్య మంచాల వెంకటస్వామి ముల్లగిరి కాంతయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం బేగారి శివరాజ్ రాష్ట్ర కార్యదర్శులు దాసరి దేవయ్య జాతీయ కమిటీ సభ్యులు బండి అశోక్ ముండ్ల గిరి కాంతయ్య తెలంగాణ జిల్లాల బాధ్యులు బోయిల అఖిల్ బండ వరప్రసాదరావు పల్ల రాజశేఖర్ దండు రాజు పాశం వెంకటేశ్వర్లు గాలయ్య సామరాజు కట్ట దుర్గాప్రసాద్ సంద యాదయ్య ఏడిండ్ల అశోక్ పిడతల శ్రీను కంచర దాసు ఆనందరావు కామర్ల జానయ్య సామరాజు మన్నె కృష్ణయ్య దొంత సత్యం తదితరులు మాల మహానాడు రాష్ట్ర కమిటీ పక్షాన ముఖ్యమంత్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినారు

# బహుముఖ ప్రతిభాశాలి, వెటరన్ నేషనల్ ప్లేయర్

# డా. లక్ష్మి సుహాసినికి టీబీఆర్ ఐకాన్ అవార్డ్



హైదరాబాద్ 14, జూన్ (నవభూమి): తెలుగు సాహిత్యంలో విశేషమైన కృషి, జానపద సంగీతంపై అక్షరానువాదం, ప్రపంచ అథ్లెటిక్స్‌లో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించిన సీనియర్ క్రీడాకారిణి ఇవన్నీ సాధించిన ఒకే వ్యక్తి, డా. లక్ష్మి సుహాసిని ! బొగ్గులకుంట లోని తెలంగాణా సారస్వత పరిషత్ లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి టీబీఆర్ ఐకాన్ అవార్డ్స్ –2025, ను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అక్కట్టుకున్నాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో సృజనాత్మక కళాకారిణి రచయిత్రి బహుముఖ ప్రజ్ఞాశాలి డా. లక్ష్మీ సుహాసినికి టీబీఆర్ ఐకాన్ –2025 అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను ఈ అవార్డుతో గౌరవించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి ధన్యవాదాలు. ఇది నా ఒక్కరి విజయం కాదు. ప్రతీ మహిళా నా ఈ అవార్డ్ లో భాగస్వామి అని సగర్వంగా ప్రకటిస్తున్నాను అన్నారు. మహిళల ఆవేదనను ఇతివృత్తంగా తీసుకొని వేసిన నా చిత్రాలు సాధించిన విజయం అందరి విజయమని ఆమె పేర్కొన్నారు.

**జీవిత పరంగా...**

1954 ఫిబ్రవరి 22న జన్మించిన లక్ష్మి సుహాసిని, పదవీ విరమణ చేసిన తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్‌గా విశాఖపట్నంలో విద్యారంగానికి సేవలందించింది. భర్త సుబ్రహ్మణ్యం అంబూరు. తండ్రి డి.ఎస్.కె.ఎస్. శాస్త్రి, తల్లి దర్భ భాస్కరమ్మ.

**సాహిత్య వనరులో పాదస్ఫూర్తి**

తెలుగు సాహిత్యంపై లోతైన పరిశోధనలు, ముఖ్యంగా జానపద సంగీతం, జానపద సంస్కృతి చేసిన అధ్యయనాలతో ప్రత్యేక గుర్తింపు పొందింది. "సుహ జానపదాలు" అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా, జానపద గేయాలను అందంగా పరిచయం చేస్తూ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించింది. ఆఖీ రచనలు ప్రజ్ఞాకాంతుల వెలుగు సాహిత్యంలో అరుణతార కె.వి.ఆర్ (2006లో డాక్టరేట్ పరిశోధన)

దమదచియల్లో పాటలు (సాహిత్య విశ్లేషణ)

రెక్కలు పొడిగిన చూపు కవితలు (2008)

పరిశోధనాల దారిలో (2024)

తల్లి జ్ఞాపకార్థంగా రచించిన దర్భ భాస్కరమ్మ అవార్డు వంశ పరంపర్య దీప్తులు (2024, అక్షరాయణ ప్రచురణ)

**అంతర్జాతీయ అథ్లెటిక్స్ రంగంలోనూ ప్రతిభ:**

కేవలం సాహిత్యమే కాక, క్రీడలలోనూ ఆమె ప్రతిభను చాటారు. డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, హ్యామర్ త్రో, 5కె వాక్‌లలో ప్రావీణ్యం



**అభినందనలు, పురస్కారాలు**

విభిన్న రంగాలలో కలిగిన ప్రతిభకు అనేక సంస్థలు పలు పురస్కారాలు సాధించారు:

మల్లజయంతి పురస్కారం (2004)

కవికోకిల దువ్వూరి రామిరెడ్డి జయంతి పురస్కారం (2006)

సాహిత్య అకాడమీ జాతీయ పురస్కారంగా కస్తూర్బా సన్మాన్ (2008)

మనోజ్ఞం సాహితీ పురస్కారం (2013)

సావిత్రీ బాయి పూలే సేవా పురస్కారం (2016)

కళా రంగంలో "పత్రచిత్రకారిణి"గా గుర్తింపు %-% కళాశాల కళాకారిణిగా 5 విభాగాల్లో 54 జాతీయ, అంతర్జాతీయ రికార్డులు సాధించి 54 వరల్డ్ రికార్డుల గౌరవాన్ని అందుకున్నారు.

# భెల్ చౌరస్తా-అమీన్ పూర్

# రోడ్డు వేయాలని డిమాండ్

- శేరిలింగంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో నిరసన
- పనులు ప్రారభించి పూర్తయ్యే వరకు పోరాటం
- శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 14: భెల్ చౌరస్తా–అమీన్ పూర్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శేరిలింగంపల్లి బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్–అమీన్ పూర్ రోడ్డు పనులకు 2018లో శంకుస్థాపన చేసినా ఇప్పటి వరకు ప్రారంభించక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పోరెడ్డి బుచ్చిరెడ్డి అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జ్ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, బీజేపీ నాయకులతో కలిసి శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రూ.4 కోట్లు మంజూరై దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్నా పనులు ప్రారంభించడం చేతగాని ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు. దాదాపు 100 కాలనీల ప్రజలు, వేల సంఖ్యలో వాహనాలు తిరిగే ప్రాంతం కావడం వల్ల ప్రజలు ప్రతి రోజూ నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల చేతకాని తనమా, ఎమ్మెల్యే చేతగాని తనమా లేక అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏమో అభివృద్ధి కోసం పార్టీలు మారతారని, అప్పటి నుండి ఇప్పటి దాకా అభివృద్ధి కోసం అన్ని పార్టీలు మారారు కానీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని అన్నారు. పనులు ప్రారంభించే వరకు ప్రజల తరపున రాస్తారోకోలు, ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎం.రఘునందన్ రావులతో మాట్లాడి వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కర్లపూడి రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రవీందర్ రావు, గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, కసిరెడ్డి సింధూ రెడ్డి, గంగల రాధాకృష్ణ యాదవ్, డాక్టర్ వంశీ, చారి, జితేందర్, రాజు శెట్టి, పద్మ, వినయ, స్రవంతి, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



